

ఆర్.టి.ఐ దరఖాస్తులకు సమాచారం అందించేందుకు

# ఉద్యోగులు అవగాహన పొందాలి

- ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డ్ లు ఏర్పాటు చేయాలి
- రిజిస్టర్ పోస్ట్ ద్వారానే ఆర్.టి.ఐ. దరఖాస్తుకు సమాచారం అందించాలి

మిగతా 4లో...

ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 1-08-2025 పేజీలు : 10

ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా

## జరగాలి



వరంగల్ తూర్పు జూలై 31ప్రజాజ్యోతిః బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌లి నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండ లోగల ఏసియన్ మాల్ ప్రాంతం లో గల రెండు పడకల గదుల సమూహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతం లో శానిటేషన్ తో అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. మిగతా 4లో...

# వామ్మో డెంగ్యూ..



- జిల్లాలో ఫీవర్ అలర్ట్
- దోమల నివారణకు వారంలో రెండు రోజులు డ్రైడే
- జిల్లావ్యాప్తంగా డెంగ్యూ లక్షణాలు, వైరల్ జ్వరాలు
- కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

వరంగల్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలను డెంగ్యూ జ్వరాలు భయపెడుతున్నాయి. జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో డెంగ్యూ బారిన పడి చికిత్స పొందుతున్న వారి సంఖ్య లెక్కలోకి రావడం లేదు. హైదరాబాద్‌కు వెళ్లి చికిత్సలు కూడా పొందుతున్నారు. మరోవైపు జిల్లా ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యం ప్రతి ఆసుపత్రిలో 150 నుంచి 300 మంది వరకు చికిత్స కోసం వస్తున్నారు. చిన్నపిల్లలు జ్వరాలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జూన్ నెలలో 1715 మంది, జూలైలో 1890మంది జ్వరాలతో చికిత్స పొందారు. జ్వరాలతో ప్లేట్‌లెట్స్ పడిపోవడం, వైరల్ జ్వరాలైనా డెంగ్యూ లక్షణాలుగానే భావిస్తూ ఆందోళన చెందుతున్నారు. మరోవైపు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లక్షణాలతో పిల్లలు, వృద్ధులు జ్వరాలతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. తెల్ల రక్తకణాలు తగ్గిందంటే ప్రాణాలకే ప్రమాదమని భావిస్తున్న క్రమంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో అనవసరమైన ఖర్చులు కూడా వైద్యులు పెంచుతున్నారనే విమర్శలు ఉన్నాయి. 20 వేల ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గితేనే డెంగ్యూ సంకేతాలుగా భావించాలని కొందరు వైద్యులు చెబుతున్నారు. 50 నుంచి 60 వేల వరకు ప్లేట్‌లెట్స్ ఉన్నా కొందరు ప్రైవేటు వైద్యులు ప్రమాదకరమంటూ హెచ్చరిస్తుండడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ప్రతి సంవత్సరం డెంగ్యూ కేసులతో ప్రజలు ఆందోళన చెందుతూనే ఉన్నారు. 2021 సంవత్సరంలో 127 మంది డెంగ్యూ బారిన పడగా, 2022లో 50 మంది డెంగ్యూతో బాధపడ్డారు. 2023 సంవత్సరం 20 మంది డెంగ్యూ బారిన పడ్డారు. 2024లో 58 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.

డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ

# పోలీసుల విన్నపం

సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి



రఘునాథపల్లి, జులై 31( ప్రజాజ్యోతి)

ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.నడవడానికి 2 సంవత్సరాలు. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటుహక్కుకై18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము. కానీ.ఓవర్ టేక చేసే సమయంలో. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవారు వెళ్ళనీ. వెనకాల హాయిగా వెళ్ళిపో. దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ.హెల్మెట్ వాడుతూ. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి. జాగ్రత్తగా వెళ్ళండి.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

**తొర్రూరు, జులై 31 ( ప్రజా జ్యోతి ):** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 8న మహబూబాబాద్ లో జరిగే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మహాసభల కరపత్రాలను



గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ తో కలిసి ఝాన్సీ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. వార్తల సేకరణలో,వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు. గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు పింఛన్లు,వారి పిల్లలకు పాఠశాల ఫీజులల్లో రాయితీ, వివిధ కారణాలతో మృతి చెందిన ప్రతి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో 18 వేల మంది అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్నారని,త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి జర్నలిస్టుకూ ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహాసభలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మాజీ సర్పంచ్,గిరిజన జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, జర్నలిస్టు జిలకర రాజు, గిరిజన నాయకులు బానోత్ అభిరామ్,అజ్మీర రమేష్,బానోత్ సాగర్, భానోత్ వీరన్న నాయక్, గోపి నాయక్, హపావత్ సురేందర్, జాటోత్ సంతోష్, జాటోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎం కిరణ్ కుమార్ నెక్కొండకు బదిలీ

**రాయపర్తి జూలై 31 ప్రజా జ్యోతి:**

గత రెండు సంవత్సరాలుగా రాయపర్తి మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్ కిరణ్ కుమార్సాధారణ బదిలీల్లో భాగంగా రాయపర్తి మండలం నుండి నెక్కొండకు బదిలీ ఐనట్లు తెలిపారు.

## పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



**తొర్రూరు, జులై 31 ( ప్రజా జ్యోతి ):**

ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండ ను ఆక్రమించి ఉద్యమించిన మహానీయుడు ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. జై గౌడ ఉద్యమ జాతి అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి గౌడ మిత్రులు, గౌడ సంఘ నాయకులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్, చీకర్ శ్రీనివాస్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్ శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల యాదగిరి గౌడ్, ఉప్పలయ్య గౌడ్, రావుల సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ దరఖాస్తులకు సమాచారం అందించేందుకు ఉద్యోగులు అవగాహన పొందాలి

### - ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డ్ లు ఏర్పాటు చేయాలి

### - రిజిస్టర్ పోస్ట్ ద్వారానే ఆర్.టి.ఐ. దరఖాస్తుకు సమాచారం అందించాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 31 (ప్రజాజ్యోతి) :**

ఆర్.టి.ఐ దరఖాస్తులకు సమాచారం అందించేందుకు ఉద్యోగులు అవగాహన పొందాలని, ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డ్ లు ఏర్పాటు చేయాలని, రిజిస్టర్ పోస్ట్ ద్వారానే ఆర్.టి.ఐ. దరఖాస్తుకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం ఆర్.టి.ఐ దరఖాస్తు కు ఇవ్వవలసిన సమాచారం పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భూగర్భ జల శాఖ పర్యవేక్షకులు ధరం సింగ్ శిక్షణ ఇవ్వగా జిల్లా లోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ సమావేశానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ ఆర్.టి.ఐ.దరఖాస్తు ఇన్వర్డ్ రిజిస్టర్ లో నమోదు చేయనవసరం లేదని పి.ఐ.ఓ.నేరుగా స్వీకరించ వచ్చునన్నారు. అధికారి దృష్టికి తదనంతరం తీసుకుపోవచ్చునని, కాలయాపన చేయరాదన్నారు. 30 రోజులలో సమాచారాన్ని రాత పూర్వకంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నుండి వేతనం పొందుతున్న ప్రతి ఒక్కరూ ఆర్.టి.ఐ. పరిధిలోకి వస్తారని తెలిపారు. ప్రతి 3



నెలలకు ఒకసారి నివేదికలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగత సమాచారం కోరినా ఇవ్వరాదన్నారు. ఎంక్వైరీ లో ఉన్న వారి సమాచారం ఇవ్వరాదని, విచారణ పూర్తి అయిన తర్వాతనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ

### -రాయపర్తి మండల కేంద్రంలో-ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు,

### -ఆనందంలో లబ్ధిదారులు

### టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి జూలై 31 ప్రజా జ్యోతి:**

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా బిళ్ళ సుధీర్ రెడ్డి ఆకుల సురేందర్ రావు పాల్గొని దాదాపు గా 20 మంది లబ్ధిదారుల ఇండ్ల కు ముగ్గులు పోయించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని వారి కోరారు. పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ



అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు.

## నక్సలైట్ల ముసుగులో డబ్బులు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి



**చిట్యాల( ప్రజా జ్యోతి) జులై 31:**

మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ రైస్ మిల్లులో నక్సలైట్ల ముసుగులో డబ్బుల వసూళ్లకు పాల్పడిన ఘటన సి.ఐ. డి మల్లేష్ యాదవ్ కథనం ప్రకారం రేగొండ మండలం రంగయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లెపాటి గోపాల్ రావు తండ్రి వీరారావు వ్యక్తి ఈ మధ్యలో తాగుడికి పేకాటకు బానిసై ఖర్చులు ఎక్కువ అయ్యి అడ్డదారిలో పైసలు సంపాదించాలని ఉద్దేశంతో నక్సలైట్ల పేరుతో తనే ఒక లేఖను సృష్టించి దాదాపు 10 రోజుల క్రితం చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలోని లక్ష్మీనరసింహ రైస్ మిల్ కి వెళ్లి ఓనర్ శేకరయ్యను కలిశాడు. మావోయిస్టు పార్టీవారు ఇచ్చినట్లుగా ఒక కవర్ని అందించగా శేకరయ్య ఆ కవర్ని చించి అందులోని మావోయిస్టు వారు రాసినట్లుగా గోపాల్ రావు రాసిన విషయాన్ని చదవగా పార్టీ యొక్క ఆదేశానుసారం మీరు పార్టీ కోసం 25 లక్షల రూపాయలను పార్టీకి కి చందా రూపకంగా మీ స్తోమత తగ్గట్లు డబ్బులు ఇవ్వాలని చెప్పి ఆ లేఖలో కోరడం జరిగింది. మరియు ఇప్పటికిప్పుడు ఒక లక్ష రూపాయలను ఇవ్వాలని చంపేస్తానని బెదిరించాడు. 25 లక్షల రూపాయలను వారం రోజుల్లో ఇవ్వని మీరు ప్రాణలతో ఉండరని శేఖరయ్యతో చెప్పి హెచ్చరిస్తూ అతన్ని భయపెట్టినాడు. ఇట్టి విషయం గురించి శేఖరయ్య నిన్న చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా,పక్కా సమాచారము తో ఈరోజు రోజున అట్టి డబ్బులు తీసుకుందామని గోపాల్ రావు తన ద్విచక్ర వాహనం పై లక్ష్మీనరసింహ రైస్ మిల్లు కి వెళ్ళే టైంలో కైలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉదయ%శీ% పోలీసు వారు వాహన తనిఖీ చేస్తూ గోపాల్ రావు నీ పట్టుకొని తమదైన శైలిలో విచారించగ నిజం ఒప్పుకున్నాడు. తదుపరి రిమాండ్ కు తరలించడం అయినదని చిట్యాల సి ఐ తెలిపారు. ప్రజలు ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నక్సలైట్ లేదా మావోయిస్టు ల పేరుతో గానీ ఎవరైనా చందాల వసూళ్లకు పాల్పడితే నిర్భయంగా పోలీస్ ల దృష్టికి తీసుకు రావాలని కోరారు.

# సమాఖ్య అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూలై 31):** మండల సమాఖ్య అభివృద్ధికి ఎ పి ఎం రవివర్మ చేసిన సేవలు అభినందనీయమని ఎస్ బి ఐ మేనేజర్ నవీన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన ఎ పి ఎం రవివర్మ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు సంవత్సరాలనుండి మండలంలోని మహిళా సంఘాల ను బలోపేతం చేసి సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళా సంఘాల ద్వారా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్తున్న ఎ పి ఎం రవివర్మను పలువురు శాలువాతో ఘనంగా సన్మానించార. ఈ సమావేశంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు,మండల కార్యదర్శి సునీత, కోశాధికారి శిరీష, ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, మండల నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, సిబ్బంది సీసీ లు గాజుల బాబురావు,బత్తిని ప్రవీణ్, బత్తిని శ్రీనివాస్ వివిధ గ్రామాల వి.ఓఏ లు తదితరులు పాల్గొన్నారు.



# భుభారతిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాము:ఎమ్మార్వో శ్రీనివాస్

**మహాముత్తారం,జూలై 31. ప్రజాజ్యోతి:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణి స్థానంలో భుభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో మండలవ్యాప్తంగా 3309 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. నోటీసులు అందుకున్నవారు ఏమి చేయాలో అర్థం కాక ఆందోళనలో ఉన్నారు. గురువారం



"ప్రజాజ్యోతి" స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసును వివరణ కోరగా ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ నోటీసులు అందుకున్న వారు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని అన్నారు. మీరు ఎక్కడికి వెళ్ళనక్కర లేదని అధికారులే మీవద్దకు వచ్చి మొఖ సర్వే నిర్వహించి మీభూమికి నలుదిక్కుల హద్దులు కలిగిన వారి నుండి వాగ్మూలం తీసుకొని ఇద్దరు సాక్షులను విచారించి తదుపరి చర్యలను తీసుకుంటామని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఈసందర్భంగాఎమ్మార్వో దండు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# విప్లవ ఉద్యమంలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్ కార్యకర్త కామ్రేడ్ లింగన్న

**-కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య.**

**మహబూబాబాద్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**

**బయ్యారం,,జులై 31. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతు కామ్రేడ్ లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పని చేశాడని,కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరడని,తన క్రమశిక్షణ,దృఢదీక్షతో దళ కమాండర్ స్థాయి బాధ్యతలు నిర్వహించాడని వక్తలు కీర్తించారు. క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడి అయి పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు. రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు. పార్టీ విధానాలను ఉక్క క్రమశిక్షణ గల సైనికుని వలే అమలు చేశాడనీ,ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు గిరిజన ప్రజలకే దక్కాలని పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాలకు వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేశాడని,అందుకే కామ్రేడ్ లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు. రోళ్లగడ్డ లోని పండగట్టులో పోలీసులు లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేకపోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్



అని బూటకపు మాటలు చెప్పారని వారు విమర్శించారు. అధికార మార్పిడి జరిగి 70 సం.లు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల ఉన్నాయని,నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి,కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో,ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు,ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు కా. లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి వారు అన్నారు. ఈ సంతాప సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా. జెవి చలపతిరావు, కా. కే. గోవర్ధన్,కా. గౌని ఐలయ్య లు ప్రసంగించారు. వర్ధంతి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న,మోకాళ్ళ మురళీ కృష్ణ,బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,ఊకే పద్మక్క,పుల్లన్న,సక్రు,లింగ్యా,శ్రీశైలం,గుజ్జ దేవేందర్,శివ్వారపు శ్రీధర్,తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోరెడ్డి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**లింగాల గణపురం, జులై, 31 (ప్రజాజ్యోతి):** లింగాల ఘనపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డిజన్మదినసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చి, పండ్లుపంపిణిచేససంబరాలుజరుపుకున్నారుఈకార్యక్రమంలోజిల్లాకాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాక్స్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు

**గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయ లోపం.**

**వర్షాకాలం ప్రజలను రోగాల నుండి కాపాడేది ఎవరు...?**

**గ్రామాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్.**

**చెన్నారావుపేట జూలై 31 (ప్రజా జ్యోతి):** గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయం లేకపోవడం మే కారణం అని ఆయన అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు, బీచిపౌడర్ చల్లించలేదని ఆయన అన్నారు, గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, గ్రామంలోని వీధి రోడ్లకు మొరం పోయించాలని అన్నారు, తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం, జులై, 31 (ప్రజాజ్యోతి):**-ఆర్ఎస్ ఘనపూర్ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువ ద్వారా నవాబుపేట రిజర్వాయర్ కు నీటిని విడుదల సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్ తో కలిసి సందర్శించి పూలు జల్లి గంగమ్మకు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లింగాల గణపురం మండలం మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం చేత 148 కోట్లు రూపాయలు విడుదల చేయించి స్టేషన్ ఘన్పూర్ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువ నుండి నవాబుపేట రిజర్వాయర్కు సుమారు 31 కిలోమీటర్ల మేర కాలువ మరమ్మత్తు పనులు చేయిస్తూ ఎట్టకేలకు ఈరోజు గోదావరి జలాలు నవాబుపేట రిజర్వాయర్ కు చేరినాయి రిజర్వాయర్ కింద మండల పరిధిలో సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది ఉన్నారు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక దృష్టి సారించి మొట్టమొదటిసారిగా మండలంలోని అన్ని గ్రామాలకు చివరి ఆయకట్టు వరకు సుమారు 30 వేల ఎకరాల అయకట్టుకు గోదావరి జిల్లాలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి , జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీలం మోహన్ , బుర్రెడ్డి శ్రీలత, మాజీ ప్రజా ప్రతినిధులు బొల్లంపల్లి నాగేందర్, బొట్ల భాస్కర్,తీగల సిద్దు గౌడ్, కాటం కుమార్, మార్పు శ్రీనివాస్ రెడ్డి,ఉంగరాల శ్రీధర్, బూడిద సదానందం, చిటకొరు సంపత్,ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండ రైల్వే స్టేషన్: ప్రయాణికులకు కౌంటర్ల కొరతతో తీవ్ర ఇక్కట్లు!

**నెక్కొండ జూలై 31 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లాలోని రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్ అయిన నెక్కొండలో ప్రయాణికుల కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రైలు టికెట్ల రిజర్వేషన్లు, సాధారణ టికెట్ల జారీ ఒకే కౌంటర్ ద్వారా జరుగుతుండటంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులుపడుతున్నారు. **ఎదుర్కొంటున్నసమస్యలు:** ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు ఏసీ తత్కాల్, 11 గంటలకు స్లీపర్ తత్కాల్ రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా ఒకేసారి మొదలవుతాయి. అదే సమయంలో, కృష్ణ, గోల్కొండ, ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌లకు సాధారణ టికెట్లు కూడా ఇదే కౌంటర్ నుండి ఇస్తారు. ఒకే కౌంటర్లో ఇన్ని పనులు జరుగుతుండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దీంతో సమయం వృథా అవ్వడమే కాకుండా, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కౌంటర్ వద్ద తోపులాటలు, వాగ్వాదాలు సర్వసాధారణంగా మారాయి. **ప్రజల డిమాండ్: ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి:** రైల్వే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తత్కాల్ రిజర్వేషన్లకు ఒక ప్రత్యేక కౌంటర్‌ను, సాధారణ టికెట్ల




కోసం మరొక ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. రెండు వేర్వేరు కౌంటర్లతో పాటు, తగినంత మంది సిబ్బందిని నియమిస్తేనే తమ ఇబ్బందులు తొలగిపోతాయని, ప్రయాణం సులభతరం అవుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలి







**వరంగల్ తూర్పు జూలై 31(ప్రజాజ్యోతి:** బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌ని నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండ లోగల ఏసియన్ మాల్ ప్రాంతం లో గల రెండు పడకల గదుల సముహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతం లో శానిటేషన్ తో అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలని,35 వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతం లో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ సిబ్బందితో ప్రత్యక్షం గా మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణను నిర్వహించే తీరు తో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా? రెండు పూటలు అందించాలా? అని అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా?అని అడిగి తెలుసుకున్నారు. ఇది ప్రాంతంలో అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తి గా నిర్మాణంలో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సముహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు ఏ ఈ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

## మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి జూలై 31 (ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం మైలారం గ్రామంలోఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండలం మైలారం చెందిన సంధి దేవేందర్ రెడ్డి( అమ్మిరెడ్డి)కి మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొని టెంకాయలు కొట్టి ప్రారంభించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి లేతకుల రత్నాకర్ రెడ్డి



ఉల్లెంగలనరసయ్య తుమ్మ భూపాల్ రెడ్డి ఉల్లెంగలయాదగిరి చిర్ర మల్లయ్య పగిడిపల్లి భీమారెడ్డి గౌతంరెడ్డి చిర్రసామేలు చిర్ర వేణు బుచ్చిరెడ్డి యాకూబ్ రెడ్డి చిర్ర శ్రీధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**బయ్యారం,జులై 31. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని బాలాజీ పేట గ్రామం నుండి దాదాపు 30 కుటుంబాలు గురువారం సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం



కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమనే ప్రభుత్వం లక్ష్యమని,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని,ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, తెల్లం బిక్షం,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్,మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, తగిరె సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నసవ సోమేష్, లక్ష్మి, నిర్మల, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు,భూక్యా రవి నాయక్, బొమ్మ కంటి రాంబాబు,బరిగెల ఉపేందర్, చెరుకుపల్లి నరసయ్య, మంగీలాల్, తొట్టి కృష్ణ,తాడబోయిన ప్రభాకర్, పోలేబోయిన వెంకటేశ్వర్లు, లింగ్య నాయక్, బోడ రమేష్, నాగరాజు, పగడాల శ్రీను,పోతుగంటి సుమన్, నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి అశోక్, గోపాల్, క్రాంతి, భీముడు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరమశ

## మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి





**చెన్నారావుపేట జూలై 31 ( ప్రజా జ్యోతి ):** చెన్నారావుపేట మండలంలోని 16 చింతల్ తండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ గారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు.ఎంబాలన్ని మండల నాయకులతో కలిసి పరామర్శించారు.. ధర్మ తండా కి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య బాలు తల్లి గారైనా భూక్య వాలి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారుపాపయ్యపేట లో గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్ పెద్ద అన్న భూక్య ఈర్య నాయక్ చిత్ర పటానికి నివాళ్లులు అర్పించి,ఆర్థిక సాయం అందచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న . మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ .మాజీ ఎంపీపీ జక్కా అశోక్ . మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్.అమ్ము రాజేష్,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,బోడ సొమ్ము నాయక్. మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజ్ మనోజ్ కుమార్.గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్.గుగ్రం రవి.ధర్మ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ బద్రు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ. మురళి నాయక్, మండల నాయకులు.మాజీ వార్డ్ మెంబర్లు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు. నాయకులు,కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహాత్ బాజ్ పాయి**

**- పదవి విరమణ పొందిన ఈఈ శ్రీనివాస్ కు సన్మానం**



**వరంగల్ సిటీ, జులై31 (ప్రజాజ్యోతి):** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గురువారం పదవి విరమణ పొందుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ కు బల్దియా, జేఏసి సంయుక్త ఆధ్వర్యంలో జిడబ్ల్యూఎంసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్, కమిషనర్ హాజరై శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రీనివాస్ జీడబ్ల్యూఎంసి లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఐదు సంవత్సరాలు సమర్థవంతంగా సేవలు అందించారని కితాబిచ్చిన మేయర్, పదవికి మాత్రమే విరమణ ఉంటుందని సేవకు కాదని సామాజిక సేవలో కొనసాగాలని అన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ బల్దియాలో మంచినీటి సరఫరా, ఇంజినీరింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేశారన్నారు. వారి 38 సంవత్సరాల నిర్విరామ సేవలను తోటి అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న శ్రీనివాస్ ను ఉన్నతాధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈఈ శ్రీనివాస్ కు బల్దియా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన సన్మాన పత్రాన్ని మేయర్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రవీణ్, అదనపు కమిషనర్ జోనా, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, జె ఏ సి అధ్యక్షులు బొట్ల రమేష్ కార్యవర్గ సభ్యులు బాకం సంతోష్, రాజరపు భాస్కర్, గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

**-ఎంపీడీవో నరసింహమూర్తికి పదవీ విరమణ వీడ్కోలు**

**-తహసిల్దార్ ముప్పు కృష్ణ.**





**నల్లబెల్లి జులై 31( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వ%శీ%లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ అన్నారు గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో నరసింహమూర్తికి పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం ఎంపీ ఓ. పసరగుండ రవి. సూపరిండెంట్ అబిద్ అలీ. అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అన్నారు విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తుందని వారు పేర్కొన్నారు అనంతరం ఎంపీడీవో నరసింహమూర్తి దంపతులను మండలంలో పనిచేస్తున్న పంచాయతీకార్యదర్శులు. ఉపాధి హామీ సిబ్బంది. కార్యాలయ సిబ్బంది. గ్రామపంచాయతీసిబ్బంది. ఉపాధ్యాయులు. ప్రజాప్రతిని ధులు. ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పంచాయతీ అధికారి హరిప్రసాద్. గతంలో నల్లబెల్లిలో ఎంపీడీవో గా పని చేసిన విజయ్ కుమార్. మండల మాజీ ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. గందే శ్రీనివాస్ గుప్తా. బట్టు సాంబయ్య. స్థానిక పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ అశోక్, ఏవో పరమాత్మల సేవలు మరువలేనివి

**- ఉద్యోగుల సేవలు చిరస్మరణీయంగా ఉండాలి- డీఆర్డీఏ జిల్లా అధికారి కౌసల్యదేవి**



**వరంగల్ సిటీ, జులై 31(ప్రజాజ్యోతి):** ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటాయని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఏవో పరమాత్మ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గడ్డి అశోక్ లతో పాటు జిల్లా నుండి బదిలీపై వెళ్లిన నలుగురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను, 11 మంది ఏపీఎం లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో కలిసి, పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించి మెమోటోలను అందజేశారు. పదవి విరమణ పొందిన ఏవో పరమాత్మ, సిసి అశోక్ లు ఆయురారోగ్యాలతో కలిగి ఉండి, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. వీరిరువురు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెర్ప్ ఏ పీ డి రేణుకాదేవి, డిఆర్డిఎ సూపర్డెంట్ భవాని, కార్యక్రమ నిర్వాహకులు రమేష్, గోలి కొమరయ్య కుమార్, రవి ధర్మేందర్ సుధాకర్ విజయ్, సన్మాన గ్రహీతలు డిపిఎంలు దయాకర్, అనిత, సరిత, నీలవేణి లతోపాటు డీపీఎంలు రేవతి, దాసు, అనిల్, వరలక్ష్మి, శంకర్, వివిధ మండలాల ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య.**





**బయ్యారం, జూలై 31. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గతపది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మండల తాహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిన కార్యక్రమంలో 29 పంచాయతీలలో గల 26 రేషన్ షాపుల పరిధిలో అర్హులైన 647 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిందని రేషన్ కార్డు లేక అనేకమంది పేద ప్రజలు రేషన్ పొందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని,ప్రభుత్వానికిఅండగామహిళలు నిలవాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల కాలంలో అందరికీ ఇండ్లు ఇచ్చి తీరుతామని తెలిపారు.అనంతరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మూల మధూకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి,జులకంటి సీతారాం రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,రాసమళ్ళ నాగేశ్వరరావు,బీజ్జా వెంకటేశ్వర్లు,సనప సోమేష్,ఆర్ఐలు ఉపేందర్,సందీప్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,లక్ష్మి నారాయణ,రికార్డ్ అసిస్టెంట్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపులపై సుప్రీం తీర్పును స్వాగతిస్తాం

**- ఎంపీ రవిచంద్ర**



**వరంగల్ సిటీ, జూలై 31(ప్రజాజ్యోతి):**పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు. సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు.ఒకపార్టీ బీ-ఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ, త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**- కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంసిపిఐ(యు) జిల్లా బృందం**

**వరంగల్ సిటీ, జూలై 31(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న జిల్లా కలెక్టరేట్ సముదాయపనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రారంభించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎంసీపీఐయు వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం అజా%శీ%జాహి మిల్ గ్రౌండ్లో నిర్మిస్తున్న వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్న వరంగల్ జిల్లా ప్రజలకు జిల్లా కార్యాలయాలు సొంత జిల్లాలో లేకపోవడం ఎంతో అసౌకర్యాన్ని గురి చేస్తున్నదని, పరిపాలన సౌకర్యార్థం అధికార యంత్రాంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన వరంగల్ జిల్లా ప్రజలకు మాత్రం ఒరిగింది శూన్యమని పైగా పక్క జిల్లా అయినా హన్మకొండ జిల్లాలోనే కలెక్టర్ కార్యాలయం ఇతర ఆఫీసులు ఉండడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం గానీ చిత్తశుద్ధి ప్రదర్శించడం జరగటం లేదని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని పనుల్లో నాణ్యత లోపం కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను అవసరాలను గుర్తించకుండా స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్ జిల్లా ప్రజలను బలి పశువులను చేస్తున్నారని అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయిందని రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో



రాజధానిగా చేస్తామని చెప్పిన పాలకులు అది విస్మరించి కనీసం జిల్లా కలెక్టర్ కార్యాలయం సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు తక్షణమే పట్టించుకోని జిల్లా కేంద్ర కార్యాలయాలను త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టి క్షేత్రస్థాయిలో నాణ్యమైన పనులు జరిగే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని డిమాండ్ చేశారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లా నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, మల్లికార్జున్, ఐతమ్ నాగేష్, గణిపాక ఓదేలు, తాటికాయల రత్నం, నగర నాయకులు మహమ్మద్ మెహబూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఏవివి పాఠశాల విద్యార్థుల జయకేతనం

**వరంగల్ సిటీ, జూలై 31(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని ఏవివి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జూలై 29న హన్మకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలోని షాట్ పుట్ విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న శనిగరపు లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం మరియు ఎనిమిదవ తరగతి చదువుతున్న అడ్డూరి ఝాన్సీ తృతీయ స్థానం సాధించినారు. ఈ సందర్భంగా వీరిని గురువారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మరియు మానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని కావున విద్యార్థులు క్రీడలను ఎంచుకొని జీవితంలో పైకి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు



ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, విజయలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, వసంత రాణి, అనూష మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం,నిత్యవసరాలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి జూలై 31 ప్రజా జ్యోతి:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షులుఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారంమృతుని కుటుంబానికి 50కేజీలబియ్యం, నిత్యావసరాలు అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.రాయపర్తిమండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల దూడయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేసిన వారిలోచెవ్వ కాశినాథం మాజీ సర్పంచ్,నర్సింహులు. రామూర్తి, సన్నూరి. మహేందర్, ఆరూరి. వెంకన్న, సన్నూరి. దర్గయ్య, మాదారపు. లచ్చయ్య, సన్నూరి. వెంకన్న, మాదారపు. బాబు, దాసరి. రవీందర్, అలవాల సాయిలు, ఆరూరి. సోమన్న, వెంకన్న, శేఖర్ మరియు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం బియ్యం నిత్యవసర సరుకులు అందించారు.

# కడియం శ్రీహరి ది అవకాశవాద రాజకీయం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**లింగాల గణపురం, జులై, 31 (ప్రజాజ్యోతి):-** మండలంలో నీ నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు, పటేల్‌గూడెం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఊరూరికి బీఆర్ఎస్ సంక్షేమాలు ఇంటింటికీ కెసీఆర్ పథకాలు కార్యక్రమంలో భాగంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగగలిగింది, అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అత్యంత అవసరమని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి అని పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీని వాడుకొని పదవులు పొందిన తర్వాత, అదే పార్టీకి వెన్నుపోటు పెట్టారు. పార్టీ కోసం చెల్లించిన కార్యకర్తల నమ్మకాన్ని తాకట్టుపెట్టి, వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరిన నాయకుడిగా ఆయన ప్రజల మదిలో మిగిలిపోయారు.ఒక్క బీఆర్ఎస్ పార్టీ కాదు ఆయన గతంలో టీడీపీకి, ఎన్టీఆర్, చంద్రబాబు కీ వెన్నుపోటు పెట్టిన చరిత్ర ఉంది. ఇప్పుడు కేసీఆర్ కి కూడా అదే చేశారు. ఇది నేతగా కాదు, ఒక స్వార్థపరుడిగా మారిపోయిన రాజకీయ జీవితానికి నిదర్శనం అని రాజయ్య విమర్శించారు.కడియం శ్రీహరి ఆడే రాజకీయ నాటకం ప్రజలు ఈసారి నమ్మేలా లేరు. కాంగ్రెస్‌లో కూడా ఆయనకు ఆదరణ లేని స్థితి ఏర్పడింది. ఇప్పుడు బీఆర్ఎస్ కార్యకర్తలు తిట్టుతున్నారు, కాంగ్రెస్ నాయకులు అవమానిస్తున్నారు.ఇది ఆయన ఆత్మచింతనకు నిదర్శనం కావాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లండి, వాస్తవాలు చెప్పండి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోండి. మన పార్టీకి ప్రజలు ఇచ్చిన అభిమానం ఓటుగా మారాలంటే మనం ఒక్కతాటిపై పని చేయాలి ఉన్నారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవ గాని శ్రీనివాస్ గౌడ్, లింగాల గణపురం మండల మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, చేవెళ్ల సంపత్, ఉద్యమ నాయకులు చౌదరిపల్లి శేఖర్, భాగ్యలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు భక్తిభావన పెంపొందించుకోవాలి

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి**

**తొర్రూరు, జులై 31 ( ప్రజా జ్యోతి ):** ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డులోని పాటిమీద ఆలయ పున:నిర్మాణ దాతలు పత్తి చిలకమ్మ సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాలయ ఆలయం పునః ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరులో ఇలాంటి పవిత్రమైన శివాలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని, భక్తుల కోరికలు నెరవేరే పవిత్ర క్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. అధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో ధైర్యం, విశ్వాసం పెరుగుతుందన్నారు. దేవాలయం పునః ప్రతిష్ఠాపనకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు, స్థానిక అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సిరికొండ ను కలిసిన టేకుమట్ల ఉద్యమకారులు

**టేకుమట్ల జులై 31 ప్రజాజ్యోతి న్యూస్ :**బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ తొలిశాసన సభాపతి,ఎమ్మెల్సీ, తెలంగాణశాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ని టేకుమట్ల మండల



ఉద్యమకారులు గురువారం భూపాలపల్లి క్యాంప్కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ,ఉద్యమకారులుఎవరుఅధైర్య పడద్దని,రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడని,కెసిఆర్ పాలనలోనే బహుజన లందరికీ న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,కార్యకర్తలను కంటికిరెప్పలకాపాడుకుంటానని,రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో ఉద్యమకారులకుసముచితస్థానంకల్పించిన్యాయంచేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీకోసంప్రతిఒక్కఉద్యమకారుడుసైనికుడిలాపనిచేయాలని,రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో గులాబీజెండాఎగురవేయడం ఖాయమని ఉద్యమకారులకు మనోధర్యం నింపాడు. మధుసూదనచారి సేవలు నిరంతరం భూపాలపల్లి ప్రజలకు అందుతాయని ఇందులో ఎవరికి ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజల మీద ఉండే ప్రేమమమకారాలతో వివిధఅవసరాలకు తోచినవిధంగాసహాయం చేస్తున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణాగౌడ్, సీనియర్ఉద్యమకారుడు ఆకోజు వర్ధాచారి, యువజన నాయకులు అభిరాజు,గట్టు రవి, సంపత్,మల్లికార్జున్, బోయినీ రజనీకాంత్, గురుకుంట్ల కిరణ్, చరణ్,ఎండి కాజా, మారపల్లి చంద్రమౌళి తదితరులుపాల్గొన్నారు.

## బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించాలి

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ జ్యోతి**





**ప్రజాజ్యోతి -మొగుళ్ళపల్లి (జూలై 31):** మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని అధికారులు వెంటనే స్పందించి బోర్లు వేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, వరంగల్ మాజీ జెడ్పీ చైర్మన్, బి అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని ఎంజేపి పాఠశాలను, కొరికిశాల కస్తూర్బా గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సుమారు వేయి మంది ఉన్న పాఠశాలలో కరెంట్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని సరి అయిన స్విచ్ బోర్డ్స్ లేవన్నారు. టాప్ లు పోయి నీరు వృధాగా పోతుందని పర్మినెంట్ గా ఒక్క ఎలక్ట్రీషియన్, వెల్డర్ లను నియమించాలన్నారు. నీటి సమస్య తీర్చడం కొరకు బోర్లు వేయాల్సిన అవసరం ఉందని మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీటి సరఫర ఎక్కువగా ఇవ్వాలని కోరారు. కరెంట్ తరచు పోతున్న కారణంగా సోలార్ లైట్స్, సోలార్ వాటర్ హీటర్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం కొరికిశాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డైట్ మెనూ ఉంధి, కానీ మెనూ ప్రకారం భోజనం తయారు చేయడం లేదని మండిపడ్డారు. కుళ్ళిన వంకాయలు, మొలకెత్తిన ఆలుగడ్డలు. విరిగిన బెడ్స్,వంగిపోయిన ఫ్యాన్స్ ను చూసి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బాలికలకు అత్యవసరమైన నాప్కిన్ స్థాండ్ అందించారు. వారి వెంట బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య,మాజీ సర్పంచ్ లు ఉన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన హుస్సేన్ నాయక్



**మహబూబాబాద్,జులై 31. ప్రజా జ్యోతి.** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను జాతీయ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందించారు. ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో రిలేటివిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి ప్రాజెక్టును సమర్పించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటి చిన్న వయస్సులో అంతరిక్షానికి సంబంధించిన ప్రాజెక్టులు చేసి నాసాకు పంపడం అభినందనీయం అన్నారు. కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా సులువుగా చేరుకోవచ్చు అని,క్రమశిక్షణతో నేర్చుకున్న విద్యాబుద్ధులు అన్నింటినీ దేశాభివృద్ధికి ఉపయోగించాలన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏజీఎం చేతన్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి,గౌతమి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి,డీన్ నరేష్,నాసా ఇంచార్జి కాశీ విశ్వనాథ్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహానాజ్,టెన్త్ఇంచార్జిమురళి,ఏవోసుధాకర్,యాకయ్య,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం...అడ్డుకున్న పోలీస్ లు

**-విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం-ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూలై 31,(ప్రజా జ్యోతి)::** తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మనీ దహనం చేయడానికి వెళ్తున్న ఏభిఎస్ఎఫ్ నాయకులను కెయూ సీఐ రవికుమార్ అడ్డుకోవడం జరిగింది. అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో వచ్చాక రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి పూర్తిగా విద్యార్థుల అన్యాయం చేయడం జరుగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోతే అన్నారు. విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు విజయ్, నందు, విష్ణు, పీటర్, శ్రీకాంత్, పవన్, అరవింద్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్, సమ్మయ్య, సూర్య సాయి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలలో బీసీల సత్తా చాటాలి

**-కామారెడ్డిపల్లి లో గ్రామ కమిటీ ఎన్నిక.-ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్.**



**పరకాల, జూలై 31,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడెల సతీష్, ఉపాధ్యక్షులుగా రాపర్తి శ్రీధర్, కాసగాని సాయికుమార్. ప్రధాన కార్యదర్శిగా చిర్ర హరీష్, కార్యదర్శులు రాస రాజేష్, ఎండి.హుస్సేన్, కోశాధికారిగా గోపరాజు లింగస్వామి, కార్యవర్గ సభ్యులుగా దొమ్మటి భద్రయ్య, చిర్ర భద్రయ్య, ఏదునూరి లింగయ్య, దానం ఓదెలు, కొయ్యల అనిల్ కుమార్, కొయ్యల రమేష్, తడక పూర్ణచందర్, కొక్కుల శ్రీనివాస్, దొమ్మటి రమేష్ ,చిర్ర రాజయ్య, చిర్ర సాంబయ్య, బీసీ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ.



**పరకాల, జూలై 31,(ప్రజా జ్యోతి):**
పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో బొచ్చు కవితఅనంత్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవడంతో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి చేతుల మీదుగా ముగ్గుపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉమ్మడి పరకాల మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, బొచ్చు సంపత్, వార్డు ఆఫీసర్ కృష్ణంరాజు, పాస్టర్ ఏలియా, పాస్టర్ బోట్ల ఆనందం, జాషువా పాస్టర్, జయరాజు, మడికొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి బియ్యం నగదు వితరణ

**గణపురం ప్రజాజ్యోతి జులై 31:** మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కీర్తి శ్రీకాంత్ ఇటీవల ముందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా అసలు కుటుంబానికి గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు 50 కేజీల



బియ్యం రూ.2 వేల నగదు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ రామ్ రెడ్డి, మారగాని శ్రీనివాస్ గౌడ్, బొచ్చు స్వామి, గుండెబోయిన క్రాంతి, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, కొండపర్తి శంకరుమూర్తి, మాదం దినేష్, కొడాలి బాలరాజు, అమృత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ వ్యవస్థపై అవగాహన కల్పించిన ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు

**ఎల్కతుర్తి జూలై 31 ( ప్రజా జ్యోతి ):** ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల గ్రామంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ తరపున బి ఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు సలహాలు సూచనలతో సమగ్ర వ్యవసాయ వ్యవస్థ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో పంటలు, పశుపోషణ, ఇంధన వనరుల అన్వయంతో స్థిరమైన వ్యవసాయాన్ని సాధించే మార్గాలు వివరించారు. విద్యార్థులు సోలార్ ఎనర్జీ, బయోగ్యాస్ ఉత్పత్తి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వినియోగాన్ని వివరిస్తూ, వాటి వల్ల వచ్చే ఆర్థిక మరియు పర్యావరణ లాభాలను గ్రామ రైతులకు వివరించారు. వ్యవసాయంలో పునరుత్పాదక ఇంధనాల వినియోగం ద్వారా ఖర్చులను తగ్గించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేయవచ్చని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం డా. జి. భూపాల్ రాజ్ సలహాలు, సూచనలతో శ్రీకర్ రెడ్డి , ఎం. శ్రావ్య , టీ. సాయికృష్ణ ప్రాజెక్ట్ మెంటర్ల మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించబడింది.రైతులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా శ్రద్ధగా విన్నారు. సమగ్ర వ్యవసాయ విధానాల పట్ల మంచి స్పందననిచ్చారు. విద్యార్థులు చేసిన ఈ ప్రయత్నం గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత వ్యవసాయ మార్గాల పట్ల అవగాహన పెంచడంలో మద్దతుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బుల్య గ్రేస్, కె మేఘన, ఆర్ అఖిల, వి వర్షిని, ఎం మధుమిత, ఆర్ అశ్విని, జి సంజన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ కమిటీలు షురూ

**-కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిద్దాం-పార్టీ మారిన ద్రోహులను తీసుకునేది లేదు.**

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**





**పరకాల, జూలై 31,(ప్రజా జ్యోతి):**
420 దొంగ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని,కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పరకాలలో పట్టణ బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశాలు పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి మోసం చేసి పార్టీ మారిన ద్రోహులను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకునేదిలేదని స్పష్టం చేశారు. ఆగస్టు 5తేదీ నుండి పరకాల పట్టణంలో వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి 5 రోజుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు. అనంతరం పట్టణ కమిటీ ఎన్నిక ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఇంచార్జీలుగా పరకాల మాజీ ఎంపీపీ నేతాని శ్రీనివాస్ రెడ్డి, సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నడికూడ మండల మాజీ రైతుబంధు కన్వీనర్ సూదాటి వెంకటేశ్వర రావు, దామెర మండల పార్టీ అధ్యక్షులు గండు రాము, పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నియమించారు.పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసే విధంగా కమిటీల ఏర్పాటు ఉండాలన్నారు.పార్టీలో అవకాశాలు రాని నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దని కోరారు. పార్టీ అందరికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా ఎల్లపుడు నేను ఉంటానని తెలిపారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ వే అన్నారు. బేషజమ్యాలకు వెళ్లకుండా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో రాయకుంట చెరువు

## పట్టించుకోని అధికారులు

**ఆత్మకూరు జూలై 31 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలోని రాజా కుంట చెరువు( రాయకుంట చెరువు) పూర్తిగా కబుజా కోరలలో చిక్కుకున్నది. ఈ చెరువు కింద రెండు వందల ఎకరాల మాగాని రెండు పంటలు పండే విస్తీర్ణం ఉన్నది. కానీ చెరువు మాత్రం కబ్జాకు గురై నడి చెరువులో వ్యవసాయ బావులు తవ్వుకొని ఇదే చెరువులో పంటలు పండించుచున్న కబ్జాదారులు. సంవత్సరానికి రెండు పంటల చొప్పున పండించుకుంటున్నారు. చెరువు కట్ట మాత్రం కామారం రోడ్డు వరకు కనీసం కిలోమీటర్ పొడవు ఉన్నది కట్ట పొడవునా మూడు గజాల వెడల్పు కాలువలే నీరు ఉంటుంది. ఈ నీరు ఈ చెరువు కింద రెండు వందల ఎకరాల మాగాని విస్తీర్ణం సరిపోక అనతి కాలంలోనే పంటలు ఎండిపోయి



రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.ఈ చెరువు చరిత్రలో కిలోమీటర్ పొడవు ఉన్న కట్ట దొరవారి గుర్రాలను నడిపించే చింతల తోట తూర్పు గానూ, ఉత్తరం బ్రాహ్మణపల్లి కి వెళ్లే రోడ్డుకు ఉన్నటువంటి భైరవుని వరదాక నీరు నిండి ఉండేది ఆత్మకూరు గ్రామ శివారు మంచినీళ్ల బావి ప్రతి సంవత్సరం నిండి అలుగు బారేది. ఈ చెరువుకు పడమర నిరంతరం ఆత్మకూరు గ్రామ ఇండ్ల వరకు నీరు నిండి ఉండేది . ఇంతటి ఘనకీర్తి ఉన్న చెరువు ప్రస్తుతము గొర్లు మేకలు గొడ్డు గోదా తాగడానికి నీళ్లు లేకుండా ఎడారిలా మారిపోతుంది. ప్రతి సంవత్సరము దసరా పండుగకు భైరవుని విగ్రహం దగ్గర జమ్మి కొమ్మ పూజ జరిగేది.ఇలాంటి చెరువు పూర్తిగా కబ్జాకు గురై పంట పొలాల కు నిలయమైనది.ఈ చెరువులో సమృద్ధి అయిన నీటి నిలువలు ఉంటే రభీ పంటలు ఖరీఫ్ పంటలు సమృద్ధిగా పండేవి . ప్రతి జూలై మాసంలోనే వరి నార్లు పోసుకుందురు, వరి నాట్లు వేసుకొని సమృద్ధిగా పంటలు పండించేవారు.ప్రస్తుతము 2 వందల ఎకరాల విస్తీర్ణంలోని రైతులు నీరు లేక వరి నార్లు పోసుకోలేక సరియైన సమయానికి వరి నాట్లు వేసుకోలేక పంటకాలం మించిపోయి సరైన పంట రాక పెట్టుబడి ఎక్కువై దిగుబడి లేక పోయేసరికి రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు జిల్లా కలెక్టర్ సరియైన సర్వే చేసి ఈ చెరువు కబ్జాదారుల కోరల నుండి విడిపించి ఈ చెరువు కట్టను ఎత్తుగా పోసి రాయకుంట చెరువును కాపాడుతారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలి

## నూతన సఖి కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, మేయర్





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూలై 31,(ప్రజా జ్యోతి):** హన్మకొండలోని లష్కర్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చేసిన సఖి కేంద్రం వన్ స్టాప్ సెంటర్ ని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టింది. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుంది. మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అవుతుంది అని అన్నారు. మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల/డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణా శిబిరం



**వరంగల్ సిటీ, జూలై 31 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల/డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వాగ్దేవి ఇంజరింగ్ కళాశాలలో ప్రారంభించారు. రెండు రోజుల నిర్వహించే శిక్షణ తరగతులను బీజేపీ జాతీయ నాయకులు పి మురళీధర్ రావు జ్యోతి ప్రజ్వలన జేసీ ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులలో మొత్తం ఏడు కాలంశాలు జరుగుతాయి. మొదటి కాలంశం పి మురళీధర్ రావు మోదీ సూపరిపాలన పేదల సంక్షేమం కోసం తీసుకున్న ముఖ్య విధానాలుపై శిక్షణ ఇస్తారు. రెండవ కాలంశం ఎన్ రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీరు బిజెపి పార్టీ వికాసం, ఉద్యమల పై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం ధర్మారావు, డా విజయ రామారావు, వన్నాల శ్రీరాములు ,ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్, సంతోష్ రెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, డా. వి వెంకటరమణ, డా. విజయ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## యూఎస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు నన్నెబోయిన తిరుపతి



**శాయంపేట జూలై 31 :** ప్రజాజ్యోతి : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని యూఎస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నన్నెబోయిన తిరుపతి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పెద్దకోడెపాక ఉన్నత పాఠశాల ఆవరణలో యూఎస్పిసి పోరాట కార్యక్రమాల కరపత్రాన్ని ఉపాధ్యాయులతో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు . అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు . ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యు.ఎస్.పి.సి నాయకులు చంద్రయ్య, శ్రీరామ్, రాజారాం, రజనీకాంత్,విద్యాసాగర్ ఉపాధ్యాయులు రఘు, బాలాజి, జ్యోత్స్న, కవిత, రేణుక, ప్రధానోపాధ్యాయులు సారయ్య పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై బిజెపి కార్యకర్తల పోరాటం

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట పట్టణంలోని పాత 21 వార్డ్ చింతల నరేందర్ఇంటి దగ్గర గత పాలకులు చేసిన నిర్లక్ష్యం తో కొంత కాలం క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ తీసి వదిలేస్తే, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవస్తాంగా మారి నిత్యం విద్యార్థులు తిరిగే రోడ్డుని చాలా ప్రమాదంగా మార్చారు దీనిని బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్ ఈ రోజు మున్సిపాలిటీ కమీషనర్ భాస్కర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది.కమీషనర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్య ఉన్న ప్రాంతాన్ని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తో సందర్శించి, సంబంధిత అధికారులను వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

# ఎంపీడీవో వేణుగోపాలరెడ్డికి ఉపాధి సిబ్బంది ఘనసన్మానం

**మరిపెడ,జూలై31(ప్రజాజ్యోతి)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఎంపీడీవో వేణుగోపాల రెడ్డి నీ జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమం లో ఉపాధి సిబ్బంది పాల్గొని ఆయనను శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ భీమ్లా నాయక్,ఇ సీ నరేష్,టి ఏ నెహ్రూ,బి టి ఏ సురేష్,సంతోష్, రమేష్,రాజేష్,కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా,చైతన్య,ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల అధ్యక్షులు వెంకట మల్లు,కార్యదర్శి రాయల రవి,ఫీల్డ్ అసిస్టెంట్లు డి ఎస్ రవి, సోమ నాయక్,వెంకన్న,నరేష్, మోహన్,ఉప్పలయ్య,చింతయ్య, రవి,రమేష్,వీరన్న,శ్రీకాంత్,మహేష్, విజయ్ తదితరులు ఉన్నారు.

# గుంతల మయంగా మారిన నర్సంపేట నెక్కొండ రోడ్డు

## - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు - రోడ్డును మరమ్మత్తులు చేయాలి : సీపీఎం పార్టీ డిమాండ్



**నర్సంపేట/ప్రజాజ్యోతి** నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారి కాకతీయ నగర్ ప్రాంతంలో రోడ్డు గుంత మయంగా మారిన ప్రాంతాన్ని సీపీఎం నాయకులు పరిశీలించడం జరిగింది.ఈసందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు మాట్లాడుతూ నర్సంపేట నుండి నెక్కొండ కి వెళ్లే వాహనదారులకు అక్కడి రోడ్డు ఇబ్బందిగా మారింది,నిత్యం రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయని అన్నారు. వర్షం వస్తె వర్షం నీరు ఆ గుంతలో ఉండటం వలన వాహనదారులకు రాత్రి సమయంలో గుంత కనిపించకుండా ఉంటుంది, ఆ సందర్భంలో కిందపడిపోయిన సందర్భంలో వాహనదారులకు కాళ్ళు చేతులకు గాయాలపాలు అయ్యారని అన్నారు, పట్టించుకో వాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబధిత అధికారులు గుంతలుగా మారి ఉన్న ప్రాంతాలను పరిశీలించి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు, లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, గణిపాక విలియంకెరీ, యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కిషోర రక్ష ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలో అమలు కానీ కిషోర రక్ష మొట్టమొదటగా వరంగల్ జిల్లాలో ప్రారంభం**





**నర్సంపేట/ప్రజాజ్యోతి**

దుగ్గొండి మండలం కేజీబీవీ హైస్కూల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోర్ రక్ష హెల్త్ క్యాంపును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి ప్రతి విద్యార్థికి కిషోర్ ఆరోగ్య రక్ష కార్డులు అందజేసి వాటిలో ఆ విద్యార్థి ఆరోగ్యం వివరాల నమోదునుదగ్గరుండి నమోదు చేయించారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని,పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు,ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

కిషోర్ రక్ష ఆరోగ్య కార్డులను మొట్టమొదటగా దుగ్గొండి కేజీబీవీలో ప్రారంభించి విడతలవారీగా ప్రభుత్వ వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలల్లో విడతల వారీగా ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని,ఈ కిశోర రక్ష కార్డు వలన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా విద్యాలయాల్లో లభిస్తుంది అనే నమ్మకాన్ని పిల్లల తల్లిదండ్రులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు రేపటి భవిష్యత్తు పునాదులు... వారి ఆరోగ్య భవిష్యత్తు మీద రాష్ట్ర అభివృద్ధి ఆధారపడుతుందని కిషోర రక్ష ఆరోగ్య కార్డులు వినూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.కిషోర్ రక్ష ఆరోగ్య కార్డును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు.కస్తూరిబా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు , కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి , డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సుసాధ్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి జూలై 31 ప్రజాజ్యోతి**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అర్హులైనా నిరుపేద లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా రాయపర్తి పట్టణానికి చెందిన సుమారు ఇరవై మూడు మంది లబ్ధిదారులకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నా మాజీ టీ పీ సీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మచ్చ నిల్లయ్య,ఆకుల సురేందర్ రావు మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు%ఒ%మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహమూద్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ. అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ గుగులోత్ సొప్ప-విజయ్ నాయక్,ఎండీ నయీమ్,ఎండీ.ఉస్మాన్ కాంచనపల్లి వనజ రాణి,కుంట సాయిలు,ఎండీ. రఫి,గుగులోత్ యాకుబ్,స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఇండ్ల మంజూరైన లబ్ధిదారులందరూ తమ సొంతింటి కలనూ నెరవేరుస్తూ హర్షం వ్యక్తం చేస్తూ,స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందిస్తున్న దని అన్నారు,ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలలు నిజం చేస్తుందని,అర్హులు ఎవరైనా ఇండ్ల మంజూరు కాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులందరికీ ప్రభుత్వం తప్పక ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు,నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని ఎంతో కృషి చేస్తున్నారని,ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలలో అనూహ్య స్పందన వస్తుందని,పథకాలను ప్రజలకు వివరించి,రానున్న ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు,నాయకులు అందరూ పని చేయాలనీ కోరారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 31 (ప్రజాజ్యోతి) :**



పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55% ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు ఆగష్టు 4వ తేదీ లోపు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

## పర్మిషన్ల పేరుతో దర్జాగా

# మొరం దందా..

## పట్టించుకోని అధికారులు..!

**-అధికారులు పర్మిషన్ ఇచ్చింది నార్లవాయి శివారులో..తీసేది చెన్నారావుపేట మండలం లింగాపురం శివారులో**

**-కేనాల్ మట్టిని కాపాడి సంపద పెంచాలని స్థానికుల డిమాండ్**

**-వనరులు వృక్ష సంపద కనుమరుగవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు**

**-రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు స్పందించి అక్రమ మొరం వ్యాపారులను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజల డిమాండ్**

**సంగెం,జూలై31(ప్రజాజ్యోతి):**



మండలంలోని నార్లవాయి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ మొరం,మట్టి తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.కేనాల్ పై ఎక్కడ మొరం కనిపించినా పర్మిషన్ల పేరుతో రేయింబవాళ్ళు మాయం చేస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతోంది.అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతుండడంతో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినబడుతున్నాయి.కెనాల్ పై మొరం కనపడిన వారం తిరిగి చూసేసరికి మాయం చేస్తున్నారు.అక్రమంగా మట్టిని తరలిస్తుండగా,వీరిని పట్టుకోకుండా ఉండేందుకు సంగెం మండలానికి చెందిన అధికార పార్టీలోని నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం..మొరం మాఫియాతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం లాభపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మొరం మాఫియా ఆగడాలు మితిమీరడంతో వనరులు,వృక్ష సంపద కనుమరుగవుతున్నది.కెనాల్ ప్రక్కకు ఉన్న పెద్ద పెద్ద చెట్లను జేసీబీలు హిటాచీలు పెకిలించి మరీ మొరం తవ్వకాలు చేపడుతున్నారు.మట్టిని తరలించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులపై ఒత్తిడి తెస్తూ అధికారులకు నెలవారిగా మాముళ్లు ఫిక్స్ చేసినట్లు గుసగుసలు వినబడుతున్నాయి.రాత్రి కొన్ని టిప్పర్లు సంగెం మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేట్ బంకులో ఉంచి,ఉదయం కాగానే తమ అక్రమ మట్టి వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు.ప్రతినిత్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం మాఫియా టిప్పర్లు సగటున ఒక్క రోజుకు 100కి పైగా ట్రిప్పుల మోరాన్ని తరలిస్తున్నారని సమాచారం..అక్కడ ఉన్న స్థానికులకు నేతల పేర్లు చెప్పడంతో అక్రమ మొరం వ్యాపారం పై ఫిర్యాదులు రావడం లేదు.అక్రమ మొరం వ్యాపారం జరిగేందుకు పై నుండి కింది స్థాయి వరకు బలమైన వ్యక్తుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది.రెవెన్యూ చట్టాలు అక్రమ మొరం మాఫియాకు వర్తించనట్టు ఉన్నాయి.ప్రతిరోజు మట్టి రవాణా జోరుగా సాగుతూనే ఉంది.ఈ మొరం దందా పై జిల్లా ఉన్నత అధికారులు కలుగ చేసుకుంటేనే ఆగు.. నే వా.. ఇవ్వటికైనా రెవెన్యూ,మైనింగ్ శాఖల అధికారులు స్పందించి అక్రమ మొరం వ్యాపారులను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

